సంపుటి :02 సంచిక :296 పేజీలు :05 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

శనివారం 31, జనవరి 2026

## ఫోన్‌ట్యాపింగ్ విచారణపై న్యాయపరమైన సమాలోచనలు

- ఎర్రవల్లిలో అడ్వొకేట్లతో కేసీఆర్ మంతనాలు
- హాజరైన కేటీఆర్, హరీశ్‌రావు

04



## చివరిరోజూ మేడారం కిటకిట

- వనంలోకి వన దేవతల వనప్రవేశం
- ముగిసిన మహా గిరిజన జాతర
- నాలుగు రోజుల్లో 1.5 కోట్ల మంది అమ్మవార్ల దర్శనం

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర శనివారం అత్యంత వైభవంగా ముగిసింది. నాలుగు రోజుల పాటు సాగిన ఈ ఆధ్యాత్మిక వేడుకలో చివరి ఘట్టమైన వనప్రవేశం కనులపండువగా సాగింది. సాయంత్రం ఆరు గంటల వేళ గిరిజన పూజారులు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి అమ్మవార్లను తిరిగి వనంలోకి సాగనంపారు. కుంకుమ భరిణె రూపంలోని సమ్మక్కను చిలుకలగుట్టకు, సారలమ్మను కన్నెపల్లికి తీసుకువెళ్లడంతో ఈ మహా జాతర పరిసమాప్తమైంది. దేవతలు గద్దెలను వీడి వెళ్తున్న సమయంలో భక్తులు కన్నీటి వీడ్కోలు పలికారు.

– అక్షరదర్బార్, మేడారం

04

## రేపు బీఆర్ఎస్ నిరసనలు

- కేసీఆర్‌కు నోటీసుల నేపథ్యంలో అధిష్ఠానం పిలుపు
- రాష్ట్రవ్యాప్తంగా గులాబీ శ్రేణుల ఆందోళనలు, నిరసనలు

04

## అలసిపోకుండా పనిచేసిన వారు సమాజానికి ఆదర్శం

- వరంగల్ అదనపు డీసీపీ రవి
- పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు వీడ్కోలు

04






# అట్టర్ ఫ్లాప్!

04

- వన దేవతల చెంత అష్టకష్టాలు
- మౌలిక వసతుల కల్పనలో ఘోరమైన విఫలం
- జాతరలో కనిపించని మంత్రి సీతక్క మార్క్
- ప్రచార ఆర్భాటం తప్ప క్షేత్రస్థాయిలో వసతులు నిల్
- స్పష్టంగా కనిపించిన జిల్లా సారథుల అవగాహన లేమి
- పోలీస్ పీఆర్వో అతి చేశారనే ఆరోపణలు
- భక్తులపై పోలీసుల దౌర్జన్యం.. వీరంగం, లాఠీచార్జ్
- ట్రాఫిక్ నియంత్రణ గాలికి.. అడుగడుగునా ట్రాఫిక్ జాం
- ప్రయాణికులకు సేవలందించడంలో ఆర్టీసీ ఫెయిల్
- అధికారుల మధ్య స్పష్టంగా కనిపించిన సమన్వయ లోపం

## మేడారం మహాజాతరలో భక్తులకు చేదు అనుభవం

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ మేడారం మహాజాతర ఈసారి భక్తులకు కన్నీళ్లే మిగిల్చింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని ప్రచారం చేసుకున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. మౌలిక వసతుల కల్పనలో అధికార యంత్రాంగం ఘోరంగా విఫలమైంది. జాతర నిర్వహణలో స్థానిక మంత్రి సీతక్క మార్క్ ఎక్కడా కనిపించకపోవడం గమనార్హం. కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమైన పాలకులు భక్తుల కష్టాలను పట్టించుకోలేదు. వనదేవతల చెంతకు చేరిన సామాన్య జనం అడుగడుగునా అష్టకష్టాలు అనుభవించారు. ముఖ్యంగా ములుగు జిల్లా సారదుల అవగాహన లేమి ఈ జాతరలో స్పష్టంగా కనిపించింది. సమన్వయ లోపంతో అధికారులు తీసుకున్న నిర్ణయాలు భక్తులకు శాపంగా మారాయి. పోలీస్ పీఆర్వో వ్యవస్థపై పెత్తనం చేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. శాంతిభద్రతల పర్యవేక్షణ గాలికి వదిలేసిన పోలీసులు భక్తులపై దౌర్జన్యానికి దిగడం విమర్శలకు దారితీసింది. క్రమశిక్షణతో దర్శనానికి వచ్చిన వారిపై వీరంగం సృష్టించి లాఠీచార్జ్ చేయడం అధికారుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోంది.

– అక్షరదర్బార్, మేడారం

# సీఎం రేవంత్ పర్యటనను విజయవంతం చేయండి

- **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



అక్షర దర్బార్, భూపాలపల్లి: మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో భూపాలపల్లికి రానున్న నేపథ్యంలో, ఆ పర్యటనను అద్భుతంగా సక్సెస్ చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. శనివారం ఆయన ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్‌తో కలిసి గణపురం మండలం చెల్పూరు శివారులోని కర్నాలకుంట చెరువు సమీప మైదానాన్ని పరిశీలించారు. సభా వేదిక, హెలీప్యాడ్, పార్కింగ్ ఏర్పాట్లపై పోలీసు అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

**లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే సత్యనారాయణ రావు**

అక్షర దర్బార్, రేగొండ: రేగొండ మండలంలోని కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించిన ఆయన, పనులన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల నాయకులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని.. సీఎం రేవంత్ రెడ్డి పర్యటనపై దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గ మూలమూలల నుండి ప్రజలు, కార్యకర్తలు సభకు తరలిరావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## ధర్మవరం సర్పంచ్ సుమతికి ఘన సత్కారం

అక్షర దర్బార్, వెంకటాపురం: వాజేడు మండలం ధర్మవరం గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన సుమతిని వి.ఆర్.కె పురం సర్పంచ్ రమ్య శనివారం ఘనంగా సత్కరించారు. మొదటిసారి వెంకటాపురం వచ్చిన సుమతికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బూర్జువా పార్టీలతో పొత్తులు కమ్యూనిస్టుల ఐక్యతకు విఘాతం



అక్షర దర్బార్, హనుమకొండ: ఓట్లు, సీట్ల కోసం బూర్జువా పాలక పార్టీలతో పొత్తులు పెట్టుకోవడం కమ్యూనిస్టుల ఐక్యతకు గొడ్డలిపెట్టు అని ఎంసీపీఐ(యూ) పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి విమర్శించారు. శనివారం హన్మకొండ ఏకశిల పార్కు వద్ద పార్టీ 2026 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలతో సామాన్యులపై భారాలు మోపుతున్నాయని మండిపడ్డారు. సీపీఐ, సీపీఎం పార్టీలు మతోన్మాదాన్ని బూచిగా చూపి దోపిడీ పార్టీలతో కలవడం సరికాదని, ఇప్పటికైనా వామపక్షాల ఐక్యతకు కృషి చేయాలని కోరారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తమ పార్టీ సొంతంగా పోటీ చేస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి హంసారెడ్డి, నీల రవీందర్, నాగార్జున, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## మేడారం సేవలో 'పారిశుధ్య' సైన్యం

అక్షర దర్బార్, మేడారం: మేడారం మహాజాతరలో భక్తులకు అసౌకర్యం కలగకుండా పారిశుధ్య కార్మికులు, మున్సిపల్, పంచాయతీరాజ్ సిబ్బంది అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి. సుమారు 5 వేల మంది సిబ్బంది 24 గంటల పాటు షిఫ్టుల వారీగా రోడ్లు, మరుగుదొడ్లు, గద్దెల పరిసరాలను శుభ్రం చేస్తున్నారు. నెల రోజుల ముందు నుంచే పనులు ప్రారంభించిన సిబ్బంది.. జాతర ముగిసిన తర్వాత కూడా క్లీనింగ్ కొనసాగిస్తామని తెలిపారు. తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన హెల్త్, శానిటేషన్ వర్కర్లు, డీపీఓలు, ఎంపీడీఓలు, సెక్రటరీలు క్షేత్రస్థాయిలో ఉండి పనులను పర్యవేక్షిస్తున్నారు. చెత్తను ఎప్పటికప్పుడు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తూ వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ చల్లుతున్నారు. భక్తుల సేవలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని అధికారులు పేర్కొన్నారు.



## యూరియా బుకింగ్ యాప్ ప్రారంభం

అక్షర దర్బార్, పరకాల: రైతులకు పారదర్శకంగా ఎరువులు అందించేందుకు ప్రభుత్వం కొత్తగా 'ఫర్టిలైజర్ బుకింగ్ యాప్'ను అందుబాటులోకి తెచ్చిందని నడికూడ ఎంఏఓ పోరిక జైసింగ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. రైతులు ప్లే స్టోర్ నుండి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, ఓటీపీ ద్వారా యూరియా బుక్ చేసుకోవచ్చన్నారు. భూమి విస్తీర్ణం, పంట వివరాల ఆధారంగా 15 రోజులకు ఒకసారి మాత్రమే బుకింగ్‌కు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఏవైనా సందేహాలుంటే ఏఈఓలను సంప్రదించాలని సూచించారు.



# రేపు బీఆర్ఎస్ నిరసనలు

- **కేసీఆర్‌కు నోటీసుల నేపథ్యంలో అధిష్ఠానం పిలుపు**
- **రాష్ట్రవ్యాప్తంగా గులాబీ శ్రేణుల ఆందోళనలు, నిరసనలు**

అక్షరదర్బార్, హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ తీవ్రంగా స్పందించింది. ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఆదివారం రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పార్టీ అధిష్ఠానం పిలుపునిచ్చింది. అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో భారీ ఎత్తున నిరసనలు చేపట్టాలని కార్యకర్తలకు సూచించింది. నల్లజెండాలు ధరించి శాంతియుత పద్ధతిలో బైక్ ర్యాలీలు, రాస్తారోకోలు నిర్వహించి తమ నిరసన తెలపాలని ఆదేశించింది. రాజకీయ కక్షసాధింపులో భాగంగానే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ పరిణామాల మధ్య కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎర్రవల్లిలోని తన నివాసంలో పార్టీ అగ్రనేతలు, న్యాయ నిపుణులతో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం సిట్ విచారణకు హాజరు కావాలని నిశ్చయించుకున్నారు. రేపు మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో అధికారులకు అందుబాటులో ఉంటారు. న్యాయ నిపుణుల సలహా మేరకు అధికారుల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వనున్నారు. విచారణకు సహకరించడం ద్వారా చట్టంపై తమకు ఉన్న గౌరవాన్ని చాటాలని గులాబీ శ్రేణులు భావిస్తున్నాయి. ప్రభుత్వ వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాత్రివేళ ఇంటి గేటుకు నోటీసులు అంటించడం పైశాచిక ఆనందం పొందడమేనని మండిపడ్డారు. 65 ఏళ్లు దాటిన వారిని వారి నివాసం వద్దే విచారించాలనే ప్రాథమిక నిబంధనను కూడా పోలీసులు విస్మరిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ప్రతిపక్ష నేతలపై వేధింపులకు పాల్పడుతోందని విమర్శించారు. అక్రమ కేసులను న్యాయపరంగా ఎదుర్కొంటామని, ప్రజల క్షేత్రంలోనే ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## పరకాలలో 'నామినేషన్' రభస..

- **రెండు తిరస్కరణ**


అక్షర దర్బార్, పరకాల: పరకాల మున్సిపల్ ఎన్నికల స్క్రూటినీలో నామినేషన్ల తిరస్కరణ కలకలం రేపింది. మొత్తం 215 నామినేషన్లు దాఖలు కాగా, 10, 14వ వార్డులకు చెందిన రెండు నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. ముఖ్యంగా 14వ వార్డు అభ్యర్థి పత్రాలపై సంతకం లేకపోయినా, దొంగచాటుగా సంతకం చేయించి చెల్లుబాటు చేసేందుకు ప్రయత్నించడం వివాదానికి దారితీసింది. దీనిపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో అధికారులు ఆ నామినేషన్‌ను తిరస్కరించారు. లోపాలున్న అభ్యర్థులు అప్పీల్ చేసుకోవచ్చని, ఫిబ్రవరి 3న తుది జాబితా విడుదల చేస్తామని అధికారులు తెలిపారు.



# గ్రామ భూమిలో 'ప్లాట్ల' దందా?

## మాజీ సర్పంచ్ భర్తపై గ్రామస్తుల ఆగ్రహం

- ప్రభుత్వ స్థలాన్ని విక్రయించారని గ్రామసభలో ఆరోపణలు
- రైతు బీమాలోనూ చేతివాటంపై విచారణకు డిమాండ్




అక్షర దర్బార్, శాయంపేట: శాయంపేట మండలంలోని ఓ గ్రామంలో గత ఏడేళ్ల పాలనలో జరిగిన అక్రమాలపై గ్రామస్తులు గళమెత్తారు. శనివారం నిర్వహించిన గ్రామసభలో మాజీ సర్పంచ్ భర్త వ్యవహారశైలిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా మార్చి విక్రయించారని, ఆ సొమ్మును పంచాయతీ ఖాతాలో జమ చేయకుండా దుర్వినియోగానికి పాల్పడ్డారని గ్రామస్తులు ఆరోపించారు.

**నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు?**

గ్రామ పరిధిలోని సర్కారు స్థలాన్ని 10 ప్లాట్లుగా చేసి ఒక్కోటి రూ. 30 వేల నుంచి 40 వేల వరకు అమ్మినట్లు, అందులో రెండు ప్లాట్లను తన బంధువులకు ఉచితంగా ధారాదత్తం చేసినట్లు గ్రామసభలో చర్చకు వచ్చింది. వీటిపై గ్రామస్తులు నిలదీయగా.. సదరు వ్యక్తి పొంతన లేని సమాధానాలు చెప్పడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**బాధిత కుటుంబాల ఆవేదన..**

భూముల వ్యవహారమే కాకుండా, రైతు బీమా పొందిన బాధిత కుటుంబాల నుంచి కూడా రూ. 20 వేల నుంచి 30 వేల వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. గత ఏడేళ్ల కాలంలో జరిగిన పంచాయతీ ఖర్చులు, ప్రభుత్వ పథకాల అమలుపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులకు విన్నవించారు.

## విప్లవ గొంతుక గద్దర్ సేవలు అమృతం

అక్షర దర్బార్, చిట్యాల: ప్రజాయుద్ధ నౌక గద్దర్ జయంతి వేడుకలను శనివారం చిట్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య పాల్గొని గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ.. తన ఆటపాటలతో తెలంగాణ ఉద్యమాన్ని రగిలించిన విప్లవ జ్యోతి గద్దర్ అని, ఆయన మరణం అణగారిన వర్గాలకు తీరని లోటని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు గుర్రపు రాజేందర్, కిరణ్, సాంబయ్య, చందర్, సదానందం పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలకు వాల్య తండా క్రీడాకారులు

అక్షర దర్బార్, మరిపెడ: మండల స్థాయి సీఎం కప్ పోటీల్లో వాల్య తండా క్రీడాకారులు సత్తా చాటారు. అథ్లెటిక్స్, కబడ్డీ విభాగాల్లో రాణించిన ఆంగోతు తావుర్య నాయక్, తేజావత్ తరుణ్ నాయక్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

# గులాబీ జెండాకు 'వార్డు' నీరాజనం!

- 17వ వార్డులో రజిని నవీన్ ప్రచార జోరు
- అభివృద్ధికి ఓటేయండి..
- భారీ మెజారిటీతో గెలిపించండి

అక్షర దర్బార్, పరకాల: పరకాల మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో 17వ వార్డులో బీఆర్ఎస్ ప్రచార హోరు పీక్స్‌కు చేరింది. బీఆర్ఎస్ అభ్యర్థి, తాజా మాజీ కౌన్సిలర్ శనిగరపు రజిని నవీన్ శనివారం వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీస్సులతో బరిలో నిలిచిన ఆమె.. ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు.

**అభివృద్ధే మా అజెండా..**

గడిచిన కాలంలో వార్డులో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, మరోసారి అవకాశం ఇస్తే వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని రజిని నవీన్ హామీ ఇచ్చారు. గులాబీ శ్రేణులు, ముఖ్య నాయకులు ఏకతాటిపైకి వచ్చి వార్డులో కారు గుర్తుకే ఓటేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో లభిస్తున్న స్పందన చూస్తుంటే 17వ వార్డులో బీఆర్ఎస్ విజయం ఖాయమని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పరకాల కాంగ్రెస్‌లో టికెట్ల మంట!

### నిబద్ధతకు నిలదీత.. నోట్లకే పెద్దపీట?

- పాత కార్యకర్తలను పట్టించుకోని ఎమ్మెల్యేపై గుర్రు

అక్షర దర్బార్, పరకాల: మున్సిపల్ ఎన్నికల వేళ పరకాల కాంగ్రెస్‌లో అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. పార్టీ కోసం ఏళ్ల తరబడి కష్టపడిన పాత కార్యకర్తలను కాదని, ఆర్థిక బలం ఉన్నవారికే టికెట్లు కట్టబెడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అసలు పార్టీతో సంబంధం లేని వారికి సైతం అభ్యర్థిత్వం ఇస్తుండటం పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది.



**ఏబీసీడీ లెక్కలేవి సారూ..?**

ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కార్యకర్తలను వర్గీకరించి న్యాయం చేస్తానని పలుమార్లు ప్రకటించిన ఎమ్మెల్యే, ఇప్పుడు ఆ మాట తప్పారని కేడర్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. కష్టకాలంలో జెండా మోసిన వారిని కాదని, ధనబలానికే పెద్దపీట వేయడంపై తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. ఎమ్మెల్యే తీరుతో మున్సిపల్ ఎన్నికల్లో పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉందని సీనియర్ నేతలు హెచ్చరిస్తున్నారు. కాంగ్రెస్‌లో రాజుకున్న ఈ అంతర్గత చిచ్చు ఇప్పుడు రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది.

# పిడికిలి విడిచిన పనిముట్లు.. చిన్నారుల చేతికి పుస్తకాలు!

- 'ఆపరేషన్ స్మైల్'తో 70 మంది బాలకార్మికులకు విముక్తి
- యజమానులపై నజర్..
- ఖాకీల కొరడా తప్పదు: ఎస్పీ సంకీర్త్

అక్షర దర్బార్, భూపాలపల్లి: పిన్నల చేతులకు పనిముట్లు ఇచ్చి వారి భవిష్యత్తును అంధకారం చేస్తున్న ముఠాల ఆటకట్టించారు జిల్లా పోలీసులు. జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్ పర్యవేక్షణలో నెల రోజుల పాటు సాగిన 'ఆపరేషన్ స్మైల్-XII' అద్భుత ఫలితాలను ఇచ్చింది. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో జిల్లా వ్యాప్తంగా 70 మంది చిన్నారులను రక్షించి వారి తల్లిదండ్రుల చెంతకు చేర్చారు.



**బాల్యం బందీ కావొద్దు..**

మొత్తం 70 మందిలో 55 మంది బాలురు, 15 మంది బాలికలు ఉండగా, భూపాలపల్లి సబ్ డివిజన్‌లో 23 మంది, కాటారంలో 47 మందిని పోలీసులు గుర్తించారు. హోటళ్లు, గ్యారేజీలు, ప్రమాదకర పరిశ్రమల్లో మగ్గుతున్న చిన్నారులను విముక్తులను చేసి, వారిని పనుల్లో పెట్టుకున్న యజమానులపై కేసులు నమోదు చేశారు.

**నేరం చేస్తే కఠిన చర్యలే..**

"14 ఏళ్లలోపు పిల్లలను పనుల్లో పెట్టుకోవడం చట్టరీత్యా నేరం. బాలల హక్కులను కాలరాసే వారిపై ఉక్కుపాదం మోపుతాం" అని ఎస్పీ సంకీర్త్ హెచ్చరించారు. ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. పోలీస్, విద్యా, కార్మిక, చైల్డ్ ప్రొటెక్షన్ విభాగాల సమన్వయంతోనే చిన్నారుల జీవితాల్లో వెలుగులు నిండాయని అధికారులను అభినందించారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ.. '24/7' హెల్ప్‌డెస్క్

- ప్రజల ఫిర్యాదుల కోసం ప్రత్యేక నంబర్ కేటాయింపు
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు: కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, భూపాలపల్లి: మున్సిపల్ ఎన్నికల నిర్వహణ దృష్ట్యా జిల్లా కలెక్టరేట్‌లో 24x7 హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, సందేహాలను 9030632608 నంబర్ ద్వారా ప్రజలు ఎప్పుడైనా తెలియజేయవచ్చని పేర్కొన్నారు. వచ్చిన ఫిర్యాదులను మూడు రోజుల్లోగా పరిష్కరించి, నివేదికలను రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపిస్తామన్నారు. హెల్ప్‌డెస్క్ నిర్వహణ కోసం నాయబ్ తహసీల్దార్ అబ్బాస్, ఐటీ సెల్ సువర్ణ, సీనియర్ అసిస్టెంట్ నవీన్‌లను నియమించారు. ఎన్నికల విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

## ఫోన్‌ట్యాపింగ్ విచారణపై న్యాయపరమైన సమాలోచనలు

- **ఎర్రవల్లిలో అడ్వొకేట్లతో కేసీఆర్ మంతనాలు**
- **- హాజరైన కేటీఆర్, హరీశ్‌రావు**

అక్షరదర్బార్, హైదరాబాద్
ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ జారీ చేసిన నోటీసులపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమాలోచనలు ముమ్మరం చేశారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని తన నివాసంలో పార్టీ కీలక నేతలు, న్యాయ నిపుణులతో ఆయన భేటీ అయ్యారు. శనివారం ఉదయం నుంచే మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ఎర్రవల్లిలోనే ఉండి తాజా పరిస్థితులపై చర్చిస్తున్నారు. సిట్ అధికారులు పంపిన నోటీసుల్లోని అంశాలు, చట్టపరమైన నిబంధనలపై న్యాయవాదుల బృందం కేసీఆర్‌కు వివరించింది. ఈ విచారణ ప్రక్రియను ఎర్రవల్లిలోనే చేపట్టాలని కేసీఆర్ గతంలో చేసిన విజ్ఞప్తిని అధికారులు తోసిపుచ్చారు. అధికారిక రికార్డుల ప్రకారం హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలోనే విచారణ జరుపుతామని సిట్ స్పష్టం చేసింది. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు నందినగర్ నివాసంలో అందుబాటులో ఉండాలని తాజా నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ క్రమంలో రేపటి విచారణకు హాజరు కావాలా లేదా అనే అంశంపై కేసీఆర్ తన బృందంతో సుదీర్ఘంగా ఆలోచిస్తున్నారు. మరోవైపు నోటీసులు జారీ చేసిన తీరుపై బీఆర్ఎస్ శ్రేణులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఇంటి గోడలకు నోటీసులు అంటించడం చట్టవిరుద్ధమని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ కక్షసాధింపులో భాగంగానే ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. రేపు మధ్యాహ్నం జరగబోయే పరిణామాలపై రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది.

## రేపు బీఆర్ఎస్ నిరసనలు

### కేసీఆర్‌కు నోటీసుల నేపథ్యంలో అధిష్ఠానం పిలుపు

### రాష్ట్రవ్యాప్తంగా గులాబీ శ్రేణుల ఆందోళనలు, నిరసనలు

అక్షరదర్బార్, హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ తీవ్రంగా స్పందించింది. ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఆదివారం రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పార్టీ అధిష్ఠానం పిలుపునిచ్చింది. అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో భారీ ఎత్తున నిరసనలు చేపట్టాలని కార్యకర్తలకు సూచించింది. నల్లజెండాలు ధరించి శాంతియుత పద్ధతిలో బైక్ ర్యాలీలు, రాస్తారోకోలు నిర్వహించి తమ నిరసన తెలపాలని ఆదేశించింది. రాజకీయ కక్షసాధింపులో భాగంగానే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ పరిణామాల మధ్య కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎర్రవల్లిలోని తన నివాసంలో పార్టీ అగ్రనేతలు, న్యాయ నిపుణులతో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం సిట్ విచారణకు హాజరు కావాలని నిశ్చయించుకున్నారు. రేపు మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో అధికారులకు అందుబాటులో ఉంటారు. న్యాయ నిపుణుల సలహా మేరకు అధికారుల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వనున్నారు.

# అట్టర్ ఫ్లాప్!

### మేడారం మహాజాతరలో భక్తులకు చేదు అనుభవం



అక్షరదర్బార్, మేడారం : ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ మేడారం మహాజాతర ఈసారి భక్తులకు కన్నీళ్లే మిగిల్చింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని ప్రచారం చేసుకున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. మౌలిక వసతుల కల్పనలో అధికార యంత్రాంగం ఘోరంగా విఫలమైంది. జాతర నిర్వహణలో స్థానిక మంత్రి సీతక్క మార్క్ ఎక్కడా కనిపించకపోవడం గమనార్హం. కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమైన పాలకులు భక్తుల కష్టాలను పట్టించుకోలేదు. వనదేవతల చెంతకు చేరిన సామాన్య జనం అడుగడుగునా అష్టకష్టాలు అనుభవించారు. ముఖ్యంగా ములుగు జిల్లా సారదుల అవగాహన లేమి ఈ జాతరలో స్పష్టంగా కనిపించింది. సమన్వయ లోపంతో అధికారులు తీసుకున్న నిర్ణయాలు భక్తులకు శాపంగా మారాయి. పోలీస్ పీఆర్వో వ్యవస్థపై పెత్తనం చేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. శాంతిభద్రతల పర్యవేక్షణ గాలికి వదిలేసిన పోలీసులు భక్తులపై దౌర్జన్యానికి దిగడం విమర్శలకు దారితీసింది. క్రమశిక్షణతో దర్శనానికి వచ్చిన వారిపై వీరంగం సృష్టించి లాఠీచార్జ్ చేయడం అధికారుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోంది.
వనదేవతల దర్శనానికి వచ్చిన భక్తులు అడుగడుగునా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జాతర చివరి రోజైన శనివారం జనసందోహం పోటెత్తడంతో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. అడుగడుగునా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. తాడ్వాయి - మేడారం, పస్రా- తాడ్వాయి, గట్టమ్మ - పస్రా మధ్య కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. గంటల తరబడి రాత్రి, పగలు వాహనాలు కదలకపోవడంతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శుక్రవారం సాయంత్రం నుంచి భక్తులకు ట్రాఫిక్ కష్టాలు మొదలయ్యాయి. మేడారం, హనుమకొండ నడుమ జర్నీ 11 గంటలు పట్టింది. శనివారం కూడా ఆరు నుంచి ఏడు గంటలు పట్టింది. గతంలో మేడారం జాతర సందర్భంగా ఎన్నడూ ఈ పరిస్థితి లేదు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని ఈసారి భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని ప్రకటించినా ఆచరణలో మాత్రం భక్తులకు కష్టాలే మిగిలాయి. రవాణా సౌకర్యాల కల్పనలో ఆర్టీసీ ఘోరంగా విఫలమైంది. బస్సుల కోసం వేలాది మంది ప్రయాణికులు బస్టాండ్లలో పడిగాపులు కాశారు. గంటల తరబడి వేచి చూసినా బస్సులు రాకపోవడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చింది. ఉదాహరణకు హనుమకొండ నుంచి బయల్దేరిన భక్తులు సుమారు 11 గంటల తర్వాత మేడారం చేరుకుంటున్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

### ప్రేక్షకపాత్ర

ఇదే అదనుగా భావించిన ప్రైవేటు వాహనదారులు భారీగా ఛార్జీలు వసూలు చేసి భక్తులను నిలువు దోపిడీ చేశారు. ట్రాఫిక్ జాంపై పోలీసులు పూర్తిగా చేతులెత్తేశారు. క్యూ లైన్లలో గంటల తరబడి నిల్చున్న భక్తులు విసిగిపోయి ఆందోళనకు దిగారు. మేడారం బస్సు ప్రాంగణం శుక్రవారం రాత్రి వేలాది మంది భక్తులతో కిటకిటలాడి నరకాన్ని తలపించింది. అధికారుల మధ్య స్పష్టంగా కనిపించిన సమన్వయ లోపం భక్తులకు శాపంగా మారింది. ఆర్టీసీ మార్గంలో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పాలకుల పుణ్యమా అని ఈ జాతరలో ట్రాఫిక్ సమస్యలు మరింత పెరిగాయి.

- **వన దేవతల చెంత అష్టకష్టాలు**
- **మౌలిక వసతుల కల్పనలో ఘోరమైన విఫలం**
- **జాతరలో కనిపించని మంత్రి సీతక్క మార్క్**
- **ప్రచార ఆర్భాటం తప్ప క్షేత్రస్థాయిలో వసతులు నిల్**
- **స్పష్టంగా కనిపించిన జిల్లా సారధుల అవగాహన లేమి**
- **పోలీస్ పీఆర్వో అతి చేశారనే ఆరోపణలు**
- **భక్తులపై పోలీసుల దౌర్జన్యం.. వీరంగం, లాఠీచార్జ్**
- **ట్రాఫిక్ నియంత్రణ గాలికి.. అడుగడుగునా ట్రాఫిక్ జాం**
- **ప్రయాణికులకు సేవలందించడంలో ఆర్టీసీ ఫెయిల్**
- **అధికారుల మధ్య స్పష్టంగా కనిపించిన సమన్వయ లోపం**

ట్రాఫిక్ నియంత్రణకు ఉపయోగించిన ఆధునిక సాంకేతికత, ఏఐ పరిజ్ఞానం ఏమాత్రం ఫలితాలు ఇవ్వలేకపోయింది. అధికారులు ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారు.

### భారీగా ట్రాఫిక్ జాం

ట్రాఫిక్ జామ్‌తో భక్తులు గంటల తరబడి అడవిలోనే ఉండిపోయారు. మేడారం నుంచి తాడ్వాయి వరకు కేవలం 14 కిలోమీటర్ల దూరాన్ని చేరేందుకు 4 గంటల సమయం పట్టింది. పస్రా నుంచి తాడ్వాయి చేరేందుకు నాలుగు గంటలు పట్టడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. అడవి ప్రాంతంలో సాయంత్రం నుంచి తెల్లవారుజాము వరకు వాహనాల్లోనే ఉండాల్సి వచ్చింది. నీరు, ఆహారం అందక ప్రయాణికులు అష్టకష్టాలు పడ్డారు. వాహనాల రద్దీ పెరుగుతుందని ముందే తెలిసినా యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం గమనార్హం.

### మౌలిక వసతుల కల్పనలో విఫలం

మౌలిక వసతుల కల్పనలోనూ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. సుమారు రూ.250 కోట్లతో మహా జాతర అభివృద్ధి పనులు చేశామని ప్రభుత్వం చెప్పింది. తీరా భక్తులు మాత్రం తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా మారడంతో వేల సంఖ్యలో ఉన్న నల్లాల వద్ద నీరు రాలేదు. భక్తులు దాహంతో అలమటించగా ప్రైవేటు వ్యాపారులు నీళ్ల ప్యాకెట్లను అధిక ధరలకు విక్రయించి లాభపడ్డారు. పారిశుద్ధ్యం విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించడంతో పరిసరాల్లో దుర్వాసన వెదజల్లింది. ప్రభుత్వం గొప్పగా చెప్పిన మాస్టర్ ప్లాన్ ఎక్కడా అమలు కాలేదు. గద్దెల వద్ద భక్తులు చుక్కలు చూశారు. యంత్రాంగం వైఫల్యం వల్ల భక్తుల ఆనందం కాస్తా ఆవేదనగా మారింది.

# చివరిరోజూ మేడారం కిటకిట

- **వనంలోకి వన దేవతల వనప్రవేశం**
- **ముగిసిన మహా గిరిజన జాతర**
- **నాలుగు రోజుల్లో 1.5 కోట్ల మంది అమ్మవార్ల దర్శనం**

క్షరదర్బార్, మేడారం : ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర శనివారం అత్యంత వైభవంగా ముగిసింది. నాలుగు రోజుల పాటు సాగిన ఈ ఆధ్యాత్మిక వేడుకలో చివరి ఘట్టమైన వనప్రవేశం కనులపండువగా సాగింది. సాయంత్రం ఆరు గంటల వేళ గిరిజన పూజారులు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి అమ్మవార్లను తిరిగి వనంలోకి సాగనంపారు. కుంకుమ భరిణె రూపంలోని సమ్మక్కను చిలుకలగుట్టకు, సారలమ్మను కన్నెపల్లికి తీసుకువెళ్లడంతో ఈ మహా జాతర పరిసమాప్తమైంది. దేవతలు గద్దెలను వీడి వెళ్తున్న సమయంలో భక్తులు కన్నీటి వీడ్కోలు పలికారు.

### జనసంద్రంగా జాతర

జాతర చివరి రోజు కావడంతో మేడారం భక్తజన సంద్రంగా మారింది. గద్దెలపై కొలువుదీరిన వనదేవతలను దర్శించుకోవడానికి లక్షలాది మంది భక్తులు పోటెత్తారు. తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా నుంచి తరలివచ్చిన జనంతో అడవి ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు తమ నిలువెత్తు బంగారం (బెల్లం) మొక్కులను అమ్మవార్లకు సమర్పించుకున్నారు. శనివారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో జనం రావడంతో మేడారం నుంచి తాడ్వాయి వరకు సుమారు 14 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసులు, అధికారులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.

### మళ్లీ రెండేళ్ల తర్వాత

వనదేవతలు తిరిగి అడవిలోకి వెళ్లిపోవడంతో రెండేళ్ల నిరీక్షణకు తెరపడింది. తల్లులు గద్దెపై ఉన్నంతసేపు పూనకాలు, శివసత్తుల విన్యాసాలతో మార్మోగిన మేడారం పరిసరాలు దేవతల నిష్క్రమణతో ఒక్కసారిగా నిశ్శబ్దంలోకి జారుకున్నాయి. భక్తులు తమ మొక్కులు తీర్చుకుని భారమైన హృదయాలతో తిరుగు ప్రయాణమయ్యారు. ఈ ఏడాది జాతరకు మొత్తం 1.5 కోట్లకు పైగా భక్తులు వచ్చినట్లు అధికారిక అంచనాలు చెబుతున్నాయి. మళ్లీ 2028లో జరగబోయే మహాజాతర కోసం భక్తులు ఇప్పటి నుంచే ఎదురుచూస్తున్నారు. ఫిబ్రవరి 4న నిర్వహించే తిరుగువారం పండుగతో ఈ ఉత్సవాలు అధికారికంగా సమాప్తమవుతాయి.

### అలసిపోకుండా పనిచేసిన వారు

# సమాజానికి ఆదర్శం

### వరంగల్ అదనపు డీసీపీ రవి

### పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు వీడ్కోలు

అక్షరదర్బార్, హనుమకొండ: సుదీర్ఘ కాలం పాటు పోలీసు శాఖలో సేవలందించి పదవీ విరమణ చేసిన అధికారులు నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తారని వరంగల్ అదనపు డీసీపీ రవి పేర్కొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించి శనివారం పదవీ విరమణ పొందిన అధికారులను ఆయన ఘనంగా సత్కరించారు. సబ్ ఇన్‌స్పెక్టర్లు బుచ్చిరెడ్డి, సంజీవరావు, ఆనందం, ఏఆర్ఎస్ఐ బీర్ దేవ్ కు వీడ్కోలు పలికారు. వారికి జ్ఞాపికలను అందజేసి వారి సేవలను అదనపు డీసీపీ కొనియాడారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో ఆర్ఐ స్పర్జన్ రాజ్, సూపరింటెండెంట్ జలజ, ఆర్ఎస్ఐ శ్రవణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ శ్రవణ్ ఇతర ముఖ్యులు హాజరయ్యారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

**మీ నమ్మకమే మా బలం!**

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915